సాక్షి 24|7
తూర్పుగోదావరి
ఆదివారం 25-2-2018

# నూతన అవిష్కరణలకు నాంది పలకండి

జేఎన్‌టీయూకే రెక్టార్ పూర్ణానందం




టెక్ ఫెస్ట్‌లో మాట్లాడుతున్న జేఎన్‌టీయూకే రెక్టార్ పూర్ణానందం

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని జేఎన్‌టీయూకే రెక్టార్ కొక్కరగెడ్డ పూర్ణానందం అన్నారు. జేఎన్‌టీయూకేలో రెండు రోజుల పాటు టెక్‌ఫెస్ట్-18 సదస్సు నిర్వహించారు. ఈఈఈ ఆధ్వర్యంలో ఎన్‌కర్స్-18, సివిల్ ఆధ్వర్యంలో సాధ-18, ఈసీఈ ఆధ్వర్యంలో ఇ స్పార్క్-18 నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఫెస్ట్‌లో పాల్గొని నూతన సాంకేతిక పోకడలపై దృష్టి సారించాలన్నారు. అనంతరం రిజిస్ట్రార్ వీవీ సుబ్బారావు పలు సూచనలు చేశారు. ప్రిన్సిపాల్ జీవీఆర్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు తమ కలలు సాకారం చేసుకోవాలన్నారు.

## అన్నీ ఒకేచోట...

ఈసీఈ విద్యార్థులు టి.దుర్గారామ ప్రసాద్, విఘ్ణుమూర్తి, సీహెచ్ లోవరాజు, ధనరాజు రూపొందించిన ప్రాజెక్టు ప్రత్యేకంగా నిలిచింది. వాటర్‌ట్యాంక్ ఆటోమెటిక్ లాక్, వర్షం పడినప్పుడు ఆటోమెటిక్‌గా ఫైబర్ పనిచేయడం, మంటలు చెలరేగినప్పుడు, వర్షం కురిసినప్పుడు ఆలారం మోగడం అలాగే ఆటోమెటిక్ స్ట్రీట్ లైట్లు ఆన్ ఆఫ్ వంటివి ఒక చోట సిస్టమ్ ద్వారా ఆపరేట్ అయ్యేలా ప్రాజెక్టును రూపొందించారు.



ఈసీఈ విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు

## వర్షం నీటిని వినియోగించేలా...

స్వచ్ఛమైన వర్షం నీరు రోడ్డుపై పడి కలుషితంగాకుండా సివిల్ విద్యార్థులు బీఎస్ చందన్‌కుమార్, ఎండీ శివ, సీహెచ్ సాయి సౌమ్య, డి.కవిత రూపొందించిన రూపొందించిన బీటీ రోడ్డు ప్రాజెక్టు ప్రత్యేకంగా నిలిచింది. రోడ్డుపై పడ్డ వర్షం నీటివల్ల రోడ్డు పాడైపోవడం, అలాగే ఆ నీరు వ్యర్థంగా మారకుండా ఉండేందుకు బీటీ రోడ్డు ప్రాజెక్టును విద్యార్థులు రూపొందించారు. రోడ్డుపై పడ్డ వర్షం నీరు భూగర్భ పైపు ద్వారా ఏర్పాటు చేసిన ట్యాంక్‌లోకి చేరి ప్యూర్ వాటర్‌గా మారుతుంది.



సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు